క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీ నుంచి గురువయ్య సస్పెన్షన్

గరిడేపల్లి : మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎరగాని గురవయ్యను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన గురవయ్య.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెడుతూ పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తుండడంతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

ఆంజనేయస్వామి ఆలయంలో సహాయ కమిషనర్ పూజలు


పూజలో పాల్గొన్న దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ భాస్కర్‌శర్మ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం దేవాదాయ శాఖ ఉమ్మడి నల్గొండ జిల్లా సహాయ కమిషనర్ భాస్కర్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మాన్య సూక్త పారాయణం, స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, నాగవల్లీ దళాలతో అర్చన చేశారు. కార్యక్రమంలో ఈఓ చలపతి, అర్చకులు అలహరి నర్సింహాచార్యులు, అన్వేష్‌కుమార్‌చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం


దాతలను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని గోవిందపురంలో నిర్మిస్తున్న రామాలయానికి ఆలయ కమిటీ చైర్మన్ ఇట్టిమల్ల వెంకటేశ్వర్లు తల్లిదండ్రులు ఇట్టిమల్ల కోటయ్య -ముత్తమ్మ దంపతులు రూ 50,125 విరాళాన్ని శనివారం కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఇట్టిమల్ల బెంజిమెన్, బొల్లెద్దు జైలు, ఇట్టిమల్ల జానికిరాములు, ఇట్టిమల్ల రామకృష్ణ, దాసరి రాములు, ముడుసు పాపారావు, లక్ష్మీనరసయ్య, పాశం కోటమ్మ, నారాయణ, రాంబాబు, ధనమూర్తి, రంజిత్, రాజేష్ పాల్గొన్నారు.

నర్సరీలను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

మోతె : గ్రామాల్లో నర్సరీలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఇన్‌చార్జ్ మండల అభివృద్ధి అధికారి టి.ఆంజనేయులు అన్నారు. శనివారం మోతె మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సరీల్లో మొక్కలను ఎండ నుంచి సంరక్షించేందుకు షేడ్ నెట్ల ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాల్లో పశువుల కొట్టాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయించాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ధ్యానోత్సవం

చిలుకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శ్రీరామచంద్ర మిషన్ (హార్ట్ ఫుల్ నెస్ సంస్థ) ఆధ్వర్యంలో ఈ నెల 3, 4, 5 తేదీల్లో ధ్యానోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం చిలుకూరులో ధ్యానోత్సవ కరపత్రం ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర మిషన్ జోనల్ కోఆర్డినేటర్ వర ప్రసాద్, సీహెచ్ఎల్ఎల్ఎన్ చారి, స్వర్ణలత, అనురాధ, నారాయణరెడ్డి, శంకర్, కస్తూరి రాములు, గంగిరెడ్డి వెంకట్‌రెడ్డి, బొడ్డు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల కమిటీ ఎన్నిక

మఠంపల్లి : మండల కేంద్రంలో శనివారం ముస్లింల మండల కమిటీ సమావేశాన్ని మౌలానాలు అబ్దుల్ ఖదీర్, అబ్దుల్‌రహీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పెదవీడుకు చెందిన పయ్యద్‌వాహబ్, ఉపాధ్యక్షుడిగా వరదారం గ్రామానికి చెందిన షేక్ ఇమామ్, ప్రధాన కార్యదర్శిగా మఠంపల్లికి చెందిన షేక్ జానీభాషా, కార్యదర్శిగా రఘునాథపాలెంకు చెందిన షేక్ జాఫర్, కోశాధికారిగా పెదవీడుకు చెందిన మౌలానా షకీల్‌ను ఎన్నుకున్నారు.

వసతుల కల్పనకు కృషి

కోదాడరూరల్ : మండలంలోని బీక్యాతండాలో గల డబుల్ బెడ్ రూం ఇళ్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం తండాలోని డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. ఇళ్ల వద్ద డ్రెయినేజీ, విద్యుత్, నీటి వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నాయకులు అక్కడినుంచి ఫోన్‌లో ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకెళ్లగా సౌకర్యాలు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారని తెలిపారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాంరెడ్డి, అమరనాయని వెంకటేశ్వరరావు, సుభాష్‌రెడ్డి, నాన్‌రాజ్, అంబేద్కర్ ఉన్నారు.

కొనసాగుతున్న 'జన'జాతర

మేళ్లచెరువు : మండల కేంద్రంలో శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల (బ్రహ్మోత్సవాలు) సందర్భంగా నాల్గవ రోజు శనివారం జాతర కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన, ఔపాసన, బలిహరణ, మహానివేదన, నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. జాతరలో భాగంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన జాయింట్ వీల్స్, దుకాణాల వద్ద భక్తులు సందడి చేశారు.


శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు


శివాలయం వద్ద భక్తుల సందడి


జెయింట్ వీల్ ప్రాంగణంలో..

సీసీ రోడ్డు పనులకు మోక్షం


మునగాలలో నిర్మించిన సీసీ రోడ్డు

సాక్షి ఎఫెక్ట్..

మునగాల : మండల కేంద్రంలో అండర్‌పాస్ బ్రిడ్జి నుంచి కస్తూరిబా పాఠశాల వరకు నిర్మించే సీసీ రోడ్డు పనులను కాంట్రాక్టర్ ఎట్టకేలకు శనివారం ప్రారంభించారు. శుక్రవారం సాక్షి దినపత్రికలో 'మూడు నెలలైనా అసంపూర్తిగా..'అనే శీర్షికతో ప్రచురితమైన వార్తా కథనానికి ఆర్‌అండ్‌బీ ఏఈ, కాంట్రాక్టర్ స్పందించారు. తొలుత బ్రిడ్జి పక్కన గల సర్వీస్ రోడ్డు నుంచి ప్రస్తుతం దారిలో ఒక ప్రక్క రోడ్డు నిర్మాణం చేపట్టారు. పది రోజుల్లో పనులు పూర్తి చేయనున్నట్లు ఆర్‌అండ్‌బీ ఏఈ సత్యనారాయణ తెలిపారు. సీసీరోడ్డు నిర్మాణంలో జాప్యంపై కథనాలు ప్రచురించిన సాక్షి దినపత్రిక యజమాన్యానికి గ్రామప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఎట్టకేలకు స్పందించారు..

తూతూమంత్రంగా తొలగించారు


మునగాలలో డ్రెయినేజీలో పూడికతీత పనులు చేయిస్తున్న ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

మునగాల : మండల కేంద్రంతో పాటు బరాఖత్‌గూడెంలో సర్వీస్ రోడ్ల పక్కన డ్రెయినేజీ నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని, డ్రెయినేజీలపై మూతలు లేక తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని గత నెల 5వ తేదీన సాక్షి దినపత్రికలో 'డ్రెయినేజీ అస్తవ్యస్తం' శీర్షికన ప్రచురితమైనన వార్తకు ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది స్పందించారు. శనివారం మండల కేంద్రంలో డ్రెయినేజీపై మూతలు లేనిచోట జేసీబీతో పూడికతీసి చేతులు దులుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది మాట్లాడుతూ.. రెండు గ్రామాల ప్రజలు డ్రెయినేజీ నిర్వహణకు సహకరించడం లేదని, చెత్తచెదారం డ్రెయినేజీలో పడవేస్తున్నారని ఆరోపించారు. డ్రెయినేజీలపై వేసే మూతలు ప్రస్తుతం అందుబాటులో లేవని తెలిపారు.

అలరించిన 'పల్నాటి యుద్ధం'

మేళ్లచెరువు : మండల కేంద్రంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు శ్రీశంభులింగేశ్వర స్వామి నాట్య కళామండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పల్నాటి యుద్ధం పద్యనాటకం ప్రేక్షకులను రంజింపజేసింది. ప్రముఖ హార్మోనిస్టు వినాయకరాజు దర్శకత్వంలో ఆంధ్రా, తెలంగాణ రంగస్థల కళాకారులు ప్రదర్శించిన ఈ పద్యనాటకం అలరించింది. బ్రహ్మనాయుడు, నాగమ్మ, బాలచంద్రుడు, అలరాజు, కన్నమదాసు, కొమ్మరాజు, నలగామరాజు, మలిదేవరాజు, మాంచాల పాత్రలలో కళాకారులు షేక్ సైదులు, ఉప్పు కృష్ణారావు, గుండు వెంకటేశ్వర్లు, మురళి, సైదా, కొండలు, రాంబాబు, పుల్లారెడ్డి, వీరమణి, అశ్విని నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో పోషం వెంకటరెడ్డి, ధర్మారి వెంకటేశ్వర్లు, సైదులు, కొండలు, ధర్మయ్యగౌడ్, ఖాశీం, ప్రకాష్‌బాబు, మున్నా, తదితరులు పాల్గొన్నారు.


పద్యనాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

శివాలయంలో యాంకర్ శ్యామల పూజలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలో శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల (బ్రహ్మోత్సవాలు) సందర్భంగా నిర్వహిస్తున్న ఎద్దుల పందేలను ఏపీ వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామలారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శివాలయంలో స్వామివారికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆమెను శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు.


శ్యామలను సత్కరించి మెమొంటో అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

హుజూర్‌నగర్ : రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి కోరారు. ఈమేరకు శనివారం హుజూర్‌నగర్ తహసీల్దార్ నాగార్జునరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తుండడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దుగ్గి బ్రహ్మం, మురళి, పి.వెంకటరెడ్డి, వి.సైదులు, పి.హుస్సేన్, లక్ష్మి, వెంకటేశ్వర్లు, వెంకన్న, శ్రీను, వీరమల్లు, వెంకటి తదితరులు ఉన్నారు.


హుజూర్‌నగర్ : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ రైతు సంఘం నాయకులు

పోరాటాలతో రైతుల సమస్యలు పరిష్కారం

గరిడేపల్లి : పోరాటాలతోనే రైతాంగం సమస్యలు పరిష్కారమవుతాయని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని గానుగబండ గ్రామంలో నిర్వహించిన రైతు సంఘం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. అనంతరం రైతు సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, పోకల ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, నబీసాహెబ్, అచ్చయ్య, కోటయ్య, నర్సింహారావు, సైదయ్య, శేషమ్మ, కాశయ్య, సాంబయ్య, శ్రీను, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లకు చేరుకున్న ఇంటర్ ప్రశ్నపత్రాలు

కోదాడ : ఈ నెల 5 నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు జిల్లా కేంద్రంలోని బల్క్‌సెంటర్ నుంచి శనివారం కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించిన రెండు సెట్ల ప్రశ్నాపత్రాలు ఇక్కడకు వచ్చాయి. పట్టణంలోని ఎనిమిది సెంటర్ల సీఎస్‌లు, డీఓల సమక్షంలో కస్టోడియన్లు ప్రశ్నపత్రాలను పోలీస్ స్టేషన్ స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. పరీక్షలు ప్రారంభమైన తరువాత ప్రతిరోజు ఉదయం ఇంటర్ బోర్డు ప్రకటించిన సెట్ పేపర్లను ఇక్కడి నుంచి పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్తారు.


కోదాడ : ప్రశ్నపత్రాల బాక్సులతో అధికారులు

నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌కు

నేరేడుచర్ల : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు శనివారం పోలీస్ భద్రతతో నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌కు చేరాయి. ప్రశ్నపత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచినట్లు చీఫ్ సుపరింటెండెంట్ వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ డాక్టర్ ఓగ్గు సతీష్, డీవో శ్రీనివాస్‌రెడ్డి, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రావు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, కానిస్టేబుల్ గుంజ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

పాఠశాలల మధ్య సమన్వయం అవసరం

కోదాడ : ప్రభుత్వ పాఠశాలల మధ్య సమన్వయం అవసరమని, తద్వారా ఉపాధ్యాయుల్లో బోధన సామర్థ్యాలు మెరుగుపడతాయని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. టిన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం హుజూర్‌నగర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు కోదాడ బాలుర పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా బాలుర పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, బోధన పద్ధతులను విద్యార్థులకు ఎంఈఓ వివరించారు. పాఠశాలలో సౌకర్యాలు, ఇతర అంశాలను విద్యార్థులు పరస్పరం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ పాఠశాల ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్‌రావు, కందా వెంకటేశ్వర్లు, బాలుర పాఠశాల ఉపాధ్యాయులు మీనాక్షి, పద్మావతి, బడుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం అమరుల త్యాగం మరువలేనిది

కోదాడరూరల్ : ఎస్సీ వర్గీకరణ అమలు కోసం అసువులు బాసిన అమరుల త్యాగం మరువలేనిదని ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అమరుల ఫ్లెక్సీలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో గాంధీ భవన్‌పై జరిగిన దాడిలో ప్రమాదవశాత్తు గాయపడి పొన్నాల సురేంద్ర, దామోదర్ మాదిగ, హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడిలో జరిగిన పోలీస్ లాఠీచార్జ్‌లో గాయపడి భారతి మాదిగ మృతి చెందారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యలమర్తి రాముమాదిగ, కొండపల్లి ఆంజనేయులు, కంభంపాటి శ్రీనివాస్, కర్ల కాంతారావు, గంధం పాండు, గంధం యాదగిరి, చీమ శ్రీను తదితరులు ఉన్నారు.

టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం అమరులైన వారి ఫ్లెక్సీలకు పట్టణంలో టీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం దక్షిణ రాష్ట్ర అధ్యక్షుడు చింతా బాబుమాదిగ, పట్టణ అధ్యక్షుడు ఏర్పుల చిన్ని, అబ్రహం, శ్రీను, యాదగిరి, పాండు, పుల్లయ్య, వెంకటి ఉన్నారు.

చిలుకూరు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు శనివారం చిలుకూరు మండల కేంద్రంలోని హరిజనవాడలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్, మండల అధ్యక్షుడు మల్లెపంగు సూరిబాబు, నాయకులు కందుకూరి గురుమూర్తి, మల్లెపంగు కోటయ్య, వెంకటి, శ్రీను, యల్లయ్య, చిరంజీవి, కోటయ్య, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.


కోదాడరూరల్ : అమరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నేరేడుచర్ల : పట్టణంలోని శివాజీనగర్, మండలంలోని సోమారం గ్రామంలో శనివారం మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఇంజమూరి మల్లయ్య, మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మాజీ కౌన్సిలర్ నాగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యశోధ రాములు, పట్టణ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య, చంద్రయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన నాయకులు మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఉపాధ్యక్షుడు గద్దల అశోక్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పాతకొట్ల నాగరాజు, కొత్తపల్లి అంజయ్య, లంజేపల్లి శ్రీను, నాయకులు వీరబాబు, వినోద్, పెద్ద కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.


నేరేడుచర్లలో మాదిగ అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణత్యాగం చేసిన మాదిగ అమరుల చిత్రపటాలకు పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో శనివారం పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎం.మట్టపల్లి, ఎం.గోపి, అడ్వకేట్ బాలాజీ, బి.రవీంద్ర, కె.మహేష్, విజయ్, అశోక్, పాల్గొన్నారు.

పట్టణ కమిటీ ఆధ్వర్యంలో..

ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. నాయకులు సీహెచ్.నాగయ్య, ఎం.నాగరాజు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, శరత్ బాబు, కిరణ్ కుమార్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

నడిగూడెం : మండల పరిషత్ కార్యాలయం ఎదుట శనివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోష, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పందిటి నవీన్‌కుమార్, నూకపంగు గుర్వయ్య, అభిమన్యు, కృష్ణ, లక్ష్మీనారాయణ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నడిగూడెం : మిర్యాలగూడ పట్టణంలో గత నెల 28న నిర్వహించిన కరాటే పోటీలో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా కరాటే బెల్టులు, సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా కరాటే పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం స్థానిక గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అభినందించారు.


సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

సంక్షిప్త సమాచారం

హుక్కా తాగుతూ పట్టుబడిన యువకులపై కేసు నమోదు

మేళ్లచెరువు : హుక్కా తాగుతూ పట్టుబడిన యువకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్లచెరువులో ఫిబ్రవరి 26వ తేదీన పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ప్రధాన రహదారిపై ఓ ఇంటి ముందు కొందరు యువకులు హుక్కా తాగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ కనిపించారని తెలిపారు. వారిలో నలుగురిని అదుపులోకి తీసుకోగా మరో నలుగురు పారిపోయారని తెలిపారు. పారిపోయిన మిగతా నలుగురిని కూడా పట్టుకొని ఎనిమిది మంది యువకులపై శనివారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

అర్హులందరికీ రైతు భరోసా విడుదల చేయాలి

నడిగూడెం : అర్హులైన రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలంలోని వేణుగోపాలపురంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీపీఎం నాయకులు రేఖ తిరపయ్య, సంపతి పిచ్చయ్య, నాగయ్య, వెంకట్, వెంకయ్య, గోపాల్ పాల్గొన్నారు.

గ్యాస్ బిల్లులు విడుదల చేయాలి

గరిడేపల్లి : అంగన్‌వాడీ కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న గ్యాస్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కె యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

గరిడేపల్లి : ఇళ్లు లేని కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల అడ్డాలను గుర్తించి అక్కడ షెడ్లు వేసి, మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్మికులు వంగూరు ఉపేందర్, ఎస్‌కె సైదాహుస్సేన్, వెంకన్న, రాజు, సురేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో గల బుడిగ జంగాలగూడెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని బుడిగ జంగాల కాలనీవాసులు శనివారం కోరారు. గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లేందుకు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

మోహన్‌రావుకు నివాళి

నేరేడుచర్ల : సీపీఎం సీనియర్ నేత, బడుగుల ఆశాజ్యోతి పారేపల్లి మోహన్‌రావు ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. మోహన్‌రావు ఐదవ వర్ధంతి సందర్భంగా శనివారం నేరేడుచర్లలోని ఆరిబండి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాశ్, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి చిత్తలూరు సైదులు, సీపీఎం నాయకులు ఎస్‌కె ఆఫీజ్, మొగిలిచర్ల రుద్రమ్మ, సట్టు శ్రీను, గుర్రం ఏసు, వెంకటయ్య, తాడోజు శ్రీను, ఏసు, సాలయ్య, చిన వెంకులు, వెంకటయ్య, రాజు, గణేష్ ఉన్నారు.

పట్టుదలతో చదివి లక్ష్యాలు సాధించాలి

మఠంపల్లి : విద్యార్థులు పట్టుదలతో చదివి లక్ష్యాలు సాధించాలని శంకరపల్లి ఎంపీడీఓ వల్లపుదాసు వెంకయ్యగౌడ్ కోరారు. శనివారం మఠంపల్లిలోని మౌంట్‌ఫోర్డు ఉన్నత పాఠశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ఆ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన వెంకయ్యగౌడ్ పాల్గొని మాట్లాడారు. చదువులో రాణిస్తున్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎంఈఓ వెంకటాచారి, ట్రాన్స్‌కో అధికారి మంగమ్మ, సైబరాబాద్ సీఐ వీరలింగం, హెచ్‌ఎం వినోద్‌రెడ్డి, బ్రదర్ లూర్దురాజు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలం చెందిందని బీఆర్ఎస్ నాయకుడు నగేష్ రాథోడ్ ఆరోపించారు. శనివారం ఆయన హుజూర్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని, సొంత పార్టీ నేతలే పరిపాలనపై తిరుగు బావుటా ఎగరేశారని తెలిపారు.

పరీక్ష ప్యాడ్లు అందజేత

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేలపట్ల స్నేహిత్‌గౌడ్ జ్ఞాపకార్థం తల్లిదండ్రులు సుదర్శన్‌గౌడ్- వెంకటరమణ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు వై.నరసకుమారి, ఉపాధ్యాయులు, ఇంద్రధనస్సు యూత్ సభ్యులు పోలంపల్లి పెద్ద సైదులు, రేఖ అశోక్, గురుస్వామి, పవన్, వీరబాబు, వెంకటేష్, గౌతమ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

హుజూర్‌నగర్: కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని హనుమాన్ లింగయ్య భవన్‌లో నిర్వహించిన కౌలు రైతుల సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఎక్కువ భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నారని, వారిని ఆదుకోని పక్షంలో భవిష్యత్‌లో ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గిపోతుందన్నాని ఆందోళన వ్యక్తం చేశారు. కౌలు రైతుల సమస్యలను చర్చించటానికి ఈనెల 3న కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్‌లో గల ఎల్ఐసీ ఏజెంట్స్ ఫెడరేషన్ భవన్‌లో కౌలు రైతుల సంఘం రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, రైతు నాయకులు యల్లావుల రాములు, మామిడి నరసయ్య, యల్లావుల రమేష్, బంటు శ్రీనివాస్, కుడితిట్టి స్వామి, జక్కుల రమణ పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు.. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. -సాక్షి నెట్‌వర్క్


పాలకవీడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు


హుజూర్‌నగర్‌లోని మల్లన్ననగర్ ప్రాథమిక పాఠశాలలో.


హుజూర్‌నగర్‌రూరల్: లక్కవరంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో..


గరిడేపల్లి : అబ్బిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో..


నేరేడుచర్ల : దాచారంలోని ప్రాథమిక పాఠశాలలో..